Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 98 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి రూ.కోటి విరాళం అందిస్తున్న చిరంజీవి

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

### అయోధ్యను మోడల్
## సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యం

**ప్రధానమంత్రి మోడీ**



**గుజరాత్-సూర్య వాస్తవం**

అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యమని ప్రధానమంత్రి మోడీ తెలిపారు. సోమవారం గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మోడీ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ప్రజలు తమకు మూడోసారి అధికారం అప్పగించారని అన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని సంకల్పం తీసుకున్నామన్నారు. గడిచిన వంద రోజుల్లో - మిగతా 2లో..

## ముస్లింలకు శుభాకాంక్షలు

**భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము**

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం. ఈ సందర్భంగా ముస్లింలు మౌలిద్‌గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా భారతదేశంలోని ముస్లిం సోదర, సోదరమణులకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ సందర్భంగా 'మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉల్-నబీ పండుగ సందర్భంగా నేను దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మహమ్మద్ ప్రవక్త సమానత్వ సమాజానికి - మిగతా 2లో..

ఆయన అద్భుతమైన ఉదాహరణగా నిలిచారు. ఆయన ఓర్పుతో సత్యమార్గాన్ని అనుసరించాలని బోధించాడు.



## మహిళా కాంగ్రెస్‌కు 40 ఏళ్లు
### - రాహుల్ గాంధీ ప్రశంసలు



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** అఖిల భారత మహిళా కాంగ్రెస్ (ఎఐఎంసి) ఆదివారం 40వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంది. ఈ సందర్భంగా ఎఐఎంసి నాయకులు, సభ్యులపై కాంగ్రెస్ నాయకులు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రశంసలు కురిపించారు. గత 40 ఏళ్ల నుంచి న్యాయం కోసం భయంలేని స్వరాన్ని ఎఐఎంసి వినిపిస్తోందని - మిగతా 2లో..

# బెజవాడలో...
# బురద రాజకీయాలు

**విజయవాడ-సూర్య వాస్తవం**

విజయవాడ వరదల సందర్భంగా ఏపీ రాజకీయాలు బాగా వేడెక్కాయి. అయితే గత 15 రోజుల్లో ఏపీ పాలిటిక్స్ లో పరిణామాలు గమనించిన వారికి కొన్ని విషయాలు చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి. యాదృచ్ఛికమో లేక పక్కా ప్లానింగో చెప్పలేం కానీ కూటమి ప్రభుత్వానికి కొన్ని ప్లస్ లు గత పక్షం రోజుల్లో ఎదురైతే స్ట్రాటజీ లోపంతో వైసీపీకి కొన్ని అంశాలు మైనస్ గా మారాయి. విజయవాడ లోని సగభాగం మునిగింది అని తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు తన మకాం విజయవాడ కలెక్టరేట్ లోనే ఏర్పాటు చేసుకుని 10 రోజులు అక్కడినుండే వార్ రూమ్ నడిపించారు. 70 ఏళ్లు దాటినా, ఈ వయసులో సైతం వరద నీటిలో, బోట్లలో తిరుగుతూ నీటిలో చిక్కుకుపోయిన బాధితులకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అలాగే చాలా ఏరియాల్లో మంచి నీరు, పాలు సహా నిత్యావసరాలను సరఫరా చేశారు.



టీడీపీ సోషల్ మీడియా అతి చేస్తోంది అన్న విమర్శలు వచ్చినా జనాల్లో మాత్రం చంద్రబాబు ఇమేజ్ బాగా పెరిగింది. అడ్మినిస్ట్రేషన్ పరంగా ఆయనకున్న గుడ్ నేమ్ ను మరోసారి నిలబెట్టుకున్నారన్న పేరు ఏపీ అంతటా వచ్చింది.ప్రజలు ఒక విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో వారు తమను ఎవరు సహాయం చేస్తారా అని ఎదురు చూస్తారు తప్పించి రాజకీయాల గురించి అసలు పట్టించుకోరు. వైసీపీ ఈ విషయాన్ని ఎందుకో సరిగ్గా గమనించలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిగో వరదలు ముగిసిన ప్రస్తుత సమయంలో ఆరోపణలు విమర్శలు ఎన్ని చేసినా చెల్లుతాయి. కానీ సరిగ్గా వరదల్లో ఇబ్బంది పడుతున్న సమయం లో "ఈ వరదలు చంద్రబాబు వైఫల్యం వల్లే వచ్చాయి ఆయన తన ఇంటిని కాపాడుకోవడానికి వరదలను విజయవాడ వైపు మళ్లించారు" విపక్షాలు ఇదంతా ప్రచార ఆర్భాటం అని ప్రచారం చేసినా అనే ఆరోపణలు జనంలోకి పెద్దగా వెళ్లినట్లు - మిగతా 2లో..

### వైద్యులను మరోసారి చర్చలకు
## ఆహ్వానించిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కతా-సూర్య వాస్తవం**

కోల్‌కతా ఆర్‌జికర్ మెడికల్ హాస్పిటల్‌లో వైద్య విద్యార్థిని గత నెలలో దారుణంగా హత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే. హత్యాచారానిగకి గురైన అభయకి న్యాయం జరగాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేస్తూ.. గత కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. దీంతో ఆసుపత్రిల్లోని రోగులు చికిత్స అందక ఇబ్బందులు పడుతున్నారని, - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### కిరణ్ కుమార్‌రెడ్డికే
## కమలం పగ్గాలు

**తిరుపతి-సూర్య వాస్తవం**

ఏపీ ప్రభుత్వ భాగస్వామి బీజేపీ భవిష్యత్ రాజకీయాలకు పక్కా స్కెచ్ వేస్తోంది. రాష్ట్రంలో బలపడాలని ఆశిస్తున్న కమలనాథులు కీలకమైన రెడ్డి సామాజికవర్గంపై ఫోకస్ చేశారంటున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలంటే రెడ్డిల మద్దతు అవసరమని భావిస్తున్న కాషాయదళం మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని రంగంలోకి దింపాలని చూస్తోందని టాక్ వినిపిస్తోంది. రాయలసీమకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి.రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు రాజకీయాలకు కాస్త - మిగతా 12లో..



### కేరళలో మరో
## నిఫా మరణం




**మలప్పురం-సూర్య వాస్తవం**

కేరళలో మరో నిఫా మరణం నమోదు అయింది. వంతూరులోని తిరువల్లి పంచాయతీలో నిఫా సోకి యువకుడు మృతి చెందాడు. ఈ నేపథ్యంలో పంచాయతీలోని 4, 5, 6, 7 వార్డులు, మంపట్ పంచాయతీలోని 7వ వార్డులను - మిగతా 2లో..

# కేరళలో మరో నిఫా మరణం

(మొదటిపేజీ తరువాయి)

కంటైన్‌మెంట్ జోన్‌లుగా జిల్లా కలెక్టర్ వీఆర్ వినోద్ ప్రకటించారు. ఈ ప్రాంతాలకు ప్రోటోకాల్ ప్రకారం పరిమితులు ఉంటాయని, ఈ వార్డుల్లో నిర్వహించే ప్రవక్త దినోత్సవాన్ని మరో రోజుకు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని జిల్లా కలెక్టర్ అభ్యర్థించారు. ఆగస్ట్ 23న బెంగళూరు నుంచి ఇంటికి వచ్చిన యువకుడు.. బెంగళూరులో కాలికి గాయం కావడంతో ఆయుర్వేద చికిత్స కోసం ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో అతనికి జ్వరం వచ్చిందని వాండూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. జ్వరం తగ్గకపోవడంతో ఈ నెల 5న పెరింతల్మన్నలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

## అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

గ్రీన్ ఎనర్జీ దిశగా అడుగులు వేశామన్నారు. అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఇక్కడి అనేక ఇళ్లు, కార్యాలయాలకు సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని మోడి తెలిపారు. అయోధ్యతో పాటు 16 ఇతర ప్రాంతాలను మోడల్ సోలార్ సిటీలుగా అభివఅద్ధి చేసేందుకు కఅషి చేస్తున్నామని ప్రధాని మోడి ప్రకటించారు.

## మహిళా కాంగ్రెస్‌కు 40 ఏళ్లు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. అలాగే 40వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో సభ్యత్వ నమోదును ప్రారంభించినందుకు ఎఐఎంసిని రాహుల్ అభినందించారు. 1984 కాంగ్రెస్ బెంగళూరు మహాసభలో ఎఐఎంసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీల్లో అత్యంత చురుకైన సంస్థగా ఉందన్నారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్ర సమయంలో మార్పు కోరుకుంటున్న గొప్ప మహిళలను దేశమంతటా కలిసానని రాహుల్ చెప్పారు. వీరంత మార్పులను తీసుకురావడానికి అభిరుచి, పట్టుదల, నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. అలాగే సభ్యత్వ నమోదు తరువాత దేశస్థాయిలో నాయకత్వ శిక్షణా కార్యక్రమం ఉందని ఉందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## వైద్యులను మరోసారి చర్చలకు ఆహ్వానించిన బెంగాల్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

నిరసనలు మానుకుని విధుల్లో వెళ్లాలని సుప్రీంకోర్టు ఆదేశించినా, వైద్యుల డిమాండ్లను నెరవేరుస్తాము విధుల్లోకి చేరాలని బెంగాల్ ప్రభుత్వం కోరుతున్నా పట్టించుకోకుండా జూనియర్ డాక్టర్లు నిరసనలు చేస్తూనే ఉన్నారు. తాజాగా డాక్టర్లకు, బెంగాల్ ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనకు తొలగించేందుకు మమతాబెనర్జీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సోమవారం నిరసన చేస్తున్న వైద్యులను మరోసారి చర్చలకు ఆహ్వానించింది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు కోల్‌కతాలోని కాళీఘాటల్‌లోని బెంగాల్ సిఎం మమతాబెనర్జీ నివాసంలో డాక్టర్లను సమావేశానికి ఆహ్వానించింది. ఈమేరకు బెంగాల్ చీఫ్ సెక్రటరీ వైద్యులకు లేఖ రాశారు. ఇదే మీకు పంపే చివరి ఆహ్వానమని.. ఓపెన్ మైండ్‌తో చర్చలు జరిపేందుకు కలవాలని వైద్యులకు పంపిన లేఖలో కోరారు. కాగా, ఇప్పటికే నాలుగుసార్లు వైద్యులను మమతా ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించిన విషయం తెలిసిందే. అయితే ఇరువురి మధ్య జరిగే చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయాలన్న వైద్యుల విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించింది. దీంతో మమతాతో భేటీకి వైద్యులు అంగీకరించలేదు. వైద్యుల డిమాండ్లను కూడా మమతా ప్రభుత్వం తిరస్కరించడంతో వైద్యులు చర్చా వేదికకు రావడానికి కూడా తిరస్కరించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సీఎం మమతా బెనర్జీ ప్రజల కోసం తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రకటించారు. రాష్ట్రంలో మెరుగైన వైద్యసేవల కోసం తమ పని పరిస్థితులను (వర్కింగ్ కండిషన్స్) మెరుగుపర్చాలని, ప్రభుత్వ ఆస్పత్రుల దగ్గర భద్రతను పెంచాలని, హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని, ఆర్జీ కర్ ఆస్పత్రి ఘటనతో సంబంధం ఉన్న ఉన్నతాధికారులను తొలగించాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.

## ముస్లింలకు శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

మనమందరం ఆయన బోధనలను జీవితంలో అమలు చేస్తామని, దేశాభివృద్ధికి చురుగ్గా పనిచేస్తామని ప్రతిజ్ఞచేద్దాం' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'ఈద్ ముబారక్! మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శుభాకాంక్షలు. సామరస్యం, ఐక్యత ఎల్లప్పుడూ ప్రబలంగా ఉండాలి. మీ చుట్టూ ఆనందం, శ్రేయస్సు ఉండనివ్వండి' అని ప్రధాని మోడీ ఎక్స్ పోస్టులో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. 'అందరికీ ఈద్-మిలాద్-ఉన్-నబీ ముబారక్. ఈ పవిత్రదినం సందర్భంగా మన హృదయాలకు, ఇళ్లకు శాంతి, ఆనందం కరుణ తీసుకురావాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరి ఆనందాన్ని, శ్రేయస్సును కోరుకుంటున్నాను' అని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఈ పండుగ సందర్భంగా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# కిరణ్ కుమార్‌రెడ్డికే కమలం పగ్గాలు

(మొదటిపేజీ తరువాయి)

దూరంగా వ్యవహరిస్తూ వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ముందు బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చారు. రాజంపేట నుంచి లోక్‌సభకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒకవేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యేవారని కానీ, ఫలితం వేరేలా వచ్చినందున ఆయన సేవలను పార్టీకి వాడుకోవాలని చూస్తున్నారని చెబుతున్నారు.ప్రస్తుతం ఏపీ బీజేపీ చీఫ్‌గా ఉన్న పురందేశ్వరి స్థానంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏపీ బీజేపీ చీఫ్ బాధ్యతలు అప్పగించాలని కలమనాథులు ప్లాన్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పురందేశ్వరి పదవీకాలం త్వరలో పూర్తికానుండటం? ప్రస్తుతం ఆమె ఎంపీగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయంగా కిరణ్‌కుమార్‌రెడ్డికి అవకాశమివ్వాలని చూస్తున్నారని అంటున్నారు. పైగా కిరణ్‌కుమార్‌రెడ్డి సొంత సామాజికవర్గాన్ని ఆకట్టుకోవాలని ఇప్పటికే ప్లాన్ చేస్తున్న బీజేపీ? కిరణ్‌కు ఇష్టం లేకపోయినా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలనే పట్టుదల ప్రదర్శిస్తున్నట్లు చెబుతున్నారు.ఏపీ రాజకీయాల్లో కులాల ప్రభావం ఎక్కువ. ఒక్కో సామాజికవర్గం ఒక్కో పార్టీతో ర్యాలీ అవుతుంటుంది. కమ్మ సామాజికవర్గం టీడీపీతోను, కాపులు జనసేనతోను, రెడ్డిలు వైసీపీకి మద్దతుగా ఉంటారనే ప్రచారం ఉంది. ఐతే గత ఎన్నికల్లో రెడ్డి సామాజికవర్గం అసంతృప్తితో వైసీపీకి దూరం జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన రెడ్డి సామాజికవర్గం? 2024లో దూరం జరగడం వల్ల ఆ సామాజికవర్గం ప్రభావం ఎక్కువగా ఉండే రాయలసీమలో వైసీపీ ఘోరంగా దెబ్బతిన్నదని అంటున్నారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 50కి పైగా నియోజకవర్గాలు ఉండగా, కేవలం ఏడు చోట్లే వైసీపీ గెలిచింది. దీంతో రెడ్డిల్లో అసంతృప్తిని క్యాష్ చేసుకోవాలని చూస్తున్న బీజేపీ?. కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించాలని చూస్తోందంటున్నారు. రెడ్డి సామాజికవర్గం బీజేపీతో చేతులు కలిపితే.. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగొచ్చని బీజేపీ వ్యూహంగా చెబుతున్నారు.ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే బీజేపీకి రెడ్డి సామాజికవర్గం నాయకత్వం వహించేది. రాష్ట్ర విభజన తర్వాత బీజేపీకి నలుగురు నేతలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తే అందులో ఇద్దరు కాపు, ఇద్దరు కమ్మ సామాజికవర్గ నేతలు? దీంతో ఈ సారి రెడ్డి సామాజికవర్గం నేతలకు అవకాశం ఇవ్వాలని బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచిస్తోందంటున్నారు. అదేసమయంలో ఇప్పటివరకు అధ్యక్షులుగా పనిచేసిన వారంతా కోస్తా ప్రాంతానికి చెందిన నేతలే? ఈ పరిస్థితుల్లో ఇటు సామాజిక న్యాయం, అటు ప్రాంతీయ సమీకరణలతో రాయలసీమకు చెందిన రెడ్డి నేతను బీజేపీ అధ్యక్షుడిని చేయాలని ప్లాన్ చేస్తోందంటున్నారు.ఆ వర్గంలో బలమైన నేతగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి అయితే తమ వ్యూహం ఫలిస్తుందని బీజేపీ పెద్దల ఆలోచనగా చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సేవలను ఏ విధంగా వాడుకోవాలనే అంశంపైనా బీజేపీ దృష్టిపెట్టిందంటున్నారు. పురందేశ్వరి నాయకత్వంలో టీడీపీతో పొత్తు కుదరడంతోపాటు 8 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో గెలవడాన్ని చాలా ప్రాధాన్యంగా తీసుకుంది పార్టీ. ఆమెను రాష్ట్ర పార్టీ చీఫ్‌గా తప్పిస్తే మరో కీలక బాధ్యత అప్పగించొచ్చని అంటున్నారు. మొత్తానికి రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలనే ఆలోచనతో బీజేపీ పెద్ద స్కెచ్చే వేస్తోందంటున్నారు.

# బెజవాడలో బురద రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

కనిపించడం లేదు. ఒకవైపు వరదల వార్తలు నడుస్తుండగానే సత్యవేడు ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం రాసలీలలు అంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆయన తనను చాలా రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు అంటూ పార్టీకి చెందిన ఓ మహిళా నాయకురాలు మీడియా ముందుకు రావడం రాజకీయంగా సంచలనం గా మారింది. అయితే ఈ వార్త బయటకు వచ్చిన వెంటనే చంద్రబాబు సత్యవేడు ఎమ్మెల్యేను టీడీపీ నుంచి సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నారు. ఉదయం వీడియో బయటకు వస్తే మధ్యాహ్నానికి ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జనాల్లో టీడీపీ కు ప్లస్ గా మారింది. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సస్పెన్షన్ సందర్భంగా గతంలో కొందరు వైసీపీ నేతలపై వచ్చిన ఆరోపణలు వారికి అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మద్దతుగా నిలవడం వంటి అంశాలు మరోసారి తెరపైకి వచ్చాయి. కొందరైతే ఏకంగా హత్యచేసి క్రిమినల్ కేసుల్లోనే ఇరుక్కున్నారు. అయినా గానీ, కొందర్ని జైలుకెళ్ళి మరీ జగన్ పరామర్శించి రావడం జనాల్లోనూ సోషల్ మీడియాలోనూ తీవ్ర చర్చనీయాంశమైంది.

వరద సహాయక చర్యల్లో కూటమి మంత్రులు సైతం చాలా యాక్టివ్ గా పనిచేసారు. మున్సిపల్ మంత్రి నారాయణ, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, హోం మంత్రి అనిత అయితే వరద ఉన్నన్ని రోజులూ నిద్రాహారాలు మాని తిరిగారు. లోకేష్, నాదెండ్ల మనోహర్ లాంటి మంత్రులూ ఇదే పంథాలో పనిచేశారు. తనకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ ని దృష్టిలో పెట్టుకుని సహాయక చర్యలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఎక్కువగా ఫీల్డ్ లోనికి రాకపోయినా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్థికంగానూ, తన శాఖల పరంగానూ తనవంతు కృషి తాను చేశారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులు కూడా ఎంతో కొంతమేర తమ తమ విధులు నిర్వర్తించారు. అన్నింటినీమించి కొన్ని విపత్కర సమయాల్లో మంత్రులు సొంతంగా నిర్ణయాలు తీసుకున్న సంఘటనలూ ఉన్నాయి. ఇది కూటమి పాలనా శైలిపై ప్రజల్లో కొంత సానుకూల దృక్పథాన్ని పెంచింది.అయితే గత ప్రభుత్వంలో ఈ పాయింట్ మిస్సయింది అని ఆ పార్టీ నుండి బయటికు వచ్చిన నేతలే అంటున్నారు. ఒకరిద్దరు మినహా మిగిలిన మంత్రులకు పెద్దగా స్వేచ్ఛ ఉండేది కాదని పార్టీ ముఖ్యులు చెప్పిన అంశాలు తప్ప ఇతర విషయాల్లో సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేక పోయేవారనే విమర్శలు ఇప్పటికీ వినిపిస్తుంటాయి. అలాంటి స్వేచ్ఛ ఆ పార్టీలో ఉండి ఉంటే గత ఎన్నికల్లో వైసీపీ ఇంత ఘోరంగా ఓడిపోయి ఉండేవారు కాదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో సైతం ఉంది. ఓవరాల్ గా వరదల సందర్భంగా అందివచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం రెండు చేతులా అందిపుచ్చుకుంటే.. కీలకంగా వ్యవహరించాల్సిన వైసీపీ మాత్రం ఎక్కడో స్ట్రాటజీ లోపంతో ఇబ్బందిపడుతోంది అన్న మాటలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల్లో ఊహించని స్థాయిలో నష్టపోయిన వైసీపీ భవిష్యత్తులో ఏం చేస్తుంది, ఒక్కో మెట్టు పేర్చుకుని కంచుకోట తయారు చేసుకుంటారా.. ఇలాగే వ్యవహరించి మరోసారి దెబ్బతింటారా అని చర్చ జరుగుతోంది. త్వరలోనే వైసీపీ ఈ అంశాలను సరి చూసుకుంటుందో, లేదో ..!

# మంత్రి ఫరూక్ కుమారుడి వాహనంపై దుండగుల దాడి

### - దారిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇమ్దాదుల్లా ఖాన్

**కర్నూలు-సూర్య వాస్తవం:**

మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ కుమారుడు టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడటం కలకలం రేపిన సంగతి విధితమే.... నంద్యాల పట్టణం రాజ్ థియేటర్‌లోని తన కార్యాలయం నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వాహనానికి అడ్డంగా మోటార్ సైకిల్ పెట్టి దాడికి యత్నించారు. ఫిరోజ్ అనుచరులు అప్రమత్తమై వారిలో ఒకరిని పట్టుకోగా.. మిగతా ముగ్గురు పారిపోయారు. పట్టుబడిన నిందితుడిని నంద్యాల వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

**మొహమ్మద్ ఫిరోజ్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి**

మైనార్టీ నాయకుడు నాయశాఖ మంత్రి నసీం మహమ్మద్ ఫరూక్ కుమారుడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి నసీం మహమ్మద్ ఫిరోజ్ పై దాడి చేసిన వారి పై వెంటనే చర్య తీసుకోవాలని రాష్ట్ర డిజిపి కు ఒక లేఖ ద్వారా తెలిపినట్లు ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కే ఇమ్దాదుల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి కుమారుడు పై దాడి జరిగితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటివరకు చర్య తీసుకోకపోతే ఇక సామాన్య ప్రజలపై దాడి జరిగితే ఏ విధంగా న్యాయం చేస్తారో తెలపాలని ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తూ అన్ని రాజకీయ పార్టీలు దీనిపై వెంటనే ఖండించాలని ఆయన కోరారు.

# త్వరలో విశాఖ రైల్వేజోన్‌కు భూమిపూజ

### విశాఖపట్నం-దుర్గ్ వందే భారత్ రైలు ప్రారంభంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** విశాఖ రైల్వేజోన్‌కు సంబంధించి రైల్వే శాఖకు ఇవ్వాల్సిన భూమిని ఇప్పటికే కేటాయించామని, దసరా లేదా దీపావళి సమయంలో భూమి పూజ నిర్వహిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. విశాఖపట్నం – దుర్గ్ (రాయపూర్) వందే భారత్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పలు కొత్త ప్రాజెక్టులకు ఆయన వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇండియన్ రైల్వే మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వాల్తేరు రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విశాఖపట్నం -దుర్గ్ వందేభారత్ రైలు




ప్రారంభ వేడుకలు ఘనంగా సాగాయి. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రైలును ప్రారంభిస్తూ మాట్లాడారు. దేశంలో 61 వందేభారత్ రైళ్లు నడుస్తుండగా ఫుల్ ఆక్యుపెన్సీతో విశాఖపట్నం -సికింద్రాబాద్ వందే భారత్ రైలు నడుస్తున్నట్టు తెలిపారు. త్వరలో వందే భారత్ స్లీపర్ రైళ్లను కూడా ప్రవేశపెట్టనున్నామన్నారు. వాల్తేరు రైల్వే డివిజనల్ మేనేజర్ సౌరవ్ ప్రసాద్ మాట్లాడుతూ.. వాల్తేరు రైల్వే డివిజన్‌లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ రైలును నడపాలని నిర్ణయించిందన్నారు. ఈ రైలు ద్వారా ఆంధ్రప్రదేశ్ – ఒడిశా –ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని తెలిపారు. నూతన వందే భారత్ రైలు రెండు ఎగ్జిక్యూటివ్ కోచ్‌లు, 14 చైర్ కార్ కోచ్‌లతో నడవనుందన్నారు. విశాఖ ఎంపి ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ.. ఈ రైలు ద్వారా టూరిజం, వాణిజ్య కార్యకలాపాలను మెరుగుపరచాలన్నది తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు గణబాబు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, బి.విజయచంద్ర, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# బీజేపీకి మరో పరీక్ష

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓడి గెలిచినంత పనే అయింది. చావు తప్పి కన్ను లొట్ట పడ్డ చందంగా చివరకు అధికారం అయితే దక్కింది. 400 సీట్ల వరకు వస్తాయని కలలు గన్న బీజేపీ నేతలకు ఓటర్లు పెద్ద ఎత్తున షాక్ ఇచ్చారు. అంతకుముందు రెండు పర్యాయాలు ఏకపక్షంగా ఫలితాలు వచ్చినా.. మొన్నటి ఎన్నికల్లో మాత్రం పరీక్ష ఎదుర్కోక తప్పలేదు. చివరకు హ్యాట్రిక్ విజయంతో మోడీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు బీజేపీ మరో పరీక్ష ఎదుర్కోబోతోంది. అది జమ్మూకశ్మీర్, హర్యాల రాష్ట్రాల ఎన్నికల రూపంలో. ఇప్పటికే లోక్‌సభలో సరైన మెజార్టీ లేక.. మిత్రపక్షాల సహకారంతో అధికారం చేపట్టిన బీజేపీకి ఈ ఎన్నికలు మరింత టాస్క్‌లా మారాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు పడుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ సత్తా చాటి బీజేపీ హవా కొనసాగించాలని ఉవ్విల్లూరుతోంది. అయితే.. కాంగ్రెస్ సైతం అదే స్థాయిలో బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. ఆ పార్టీ కూడా ఈ ఎన్నికలను చాలెంజింగ్‌గా తీసుకుంది. ఇక్కడ బీజేపీని ఓడగొట్టి మరోసారి బీజేపీని దెబ్బతీయాలని చూస్తోంది.జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటిలో మ్యాజిక్ ఫిగర్ సాధించాలంటే 46 సీట్లు గెలుపొందాలి. అయితే.. ఈ మ్యాజిక్ ఫిగర్‌ను క్రాస్ చేయడం ఇప్పుడు బీజేపీకి అంత సాధ్యపడేనా..? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఎందుకంటే ఆ పార్టీ తీసుకున్న పలు ప్రజావ్యతిరేక నిర్ణయాలు ఇప్పుడు ఆ పార్టీకి గుదిబండలా తయారయ్యాయంట. ఇప్పటికే హర్యానాలో రెండుసార్లు బీజేపీ ప్రభుత్వం కొలువు దీరింది. మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అటు జమ్మూకశ్మీర్‌లోనూ తన హవాను అలాగే కొనసాగించాలని అనుకుంటోంది.అయితే.. హర్యానాలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీపై తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్కడ రైతు వ్యతిరేక చట్టాలు ఆ పార్టీ దెబ్బతీస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే.. రెజ్లర్ల ఆందోళనలు సైతం ఆ పార్టీకి నెగెటివ్ కావచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ పరిణామాలు కాస్త గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు.ఇక.. జమ్మూకశ్మీర్‌కు వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జతకట్టింది. బీజేపీ మాత్రం ఒంటరిగానే బరిలోకి దిగింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ ఏకైక ఉమ్మడి లక్ష్యంగా చేతులు కలిపిన ప్రతిపక్ష పార్టీల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) ఒకటి. జాతీయ హోదా పొందిన ఈ పార్టీ లోక్‌సభ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌తో చేతులు పూర్తిస్థాయిలో కలపలేకపోయింది. ఢిల్లీలో మాత్రమే దోస్తీ.. పంజాబ్‌లో కుస్తీ అన్నట్టుగా వ్యవహరించింది. ఇప్పుడు హర్యానా ఎన్నికల్లోనూ దోస్తీ యత్నాలు విఫలమయ్యాయి. ఫలితంగా మల్లయోధుల రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలు కుస్తీ పడుతున్నాయి. ఇప్పటి వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండి కూటమి ముఖాముఖి తలపడుతున్న పరిస్థితి నుంచి బహుముఖ పోటీకి తెర లేపినట్టయింది. అంటే బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి జాతీయ పార్టీలు మాత్రమే కాదు, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, ఆజాద్ సమాజ్ పార్టీ, హర్యానా లోక్‌హిత్ పార్టీ వంటి రాజకీయ పార్టీలు సైతం ఈ ఎన్నికల బరిలో తలపడుతున్నాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీతో ఆప్, జేజేపీ కలిసి పోటీచేయాలని భావించినప్పటికీ, ఆ ప్రయత్నం ఫలించలేదు. ఇప్పుడు విడివిడిగా పోటీ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకే నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పదేళ్లుగా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గత లోక్‌సభ ఎన్నికల నాటికే ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంది. ఈ వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, ఆప్ సహా వివిధ ప్రాంతీయ పార్టీల మధ్య చీలిపోతే అంతిమంగా కమలదళానికి ప్రయోజనం చేకూర్చినట్టే అవుతుంది.కాంగ్రెస్‌తో దోస్తీని ఆప్ కోరుకున్నప్పటికీ.. కాంగ్రెస్ వైపు నుంచే స్వాగతం లభించలేదు. ఇందుక్కారణం ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ పెద్ద దిక్కుగా ఉన్న భూపీందర్ సింగ్ హుడానే. ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తు విషయంలో ఆయన మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వచ్చారు. విపక్ష ఇండి కూటమి ఐక్యతను చాటే క్రమంలో పొత్తు కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వానికి సిఫార్సు చేసినప్పటికీ? పొత్తు ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి రాజకీయంగా ఎదిగే అవకాశం ఇవ్వడం ఆత్మహత్యాసదృశ్యంగా హుడా అభివర్ణిస్తూ వచ్చారు. అయితే పొత్తును వ్యతిరేకించడానికి కేవలం రాజకీయ కారణాలు మాత్రమే కాదు, వ్యక్తిగత కారణాలు కూడా ఉన్నాయి. దళిత ఓటుబ్యాంకును ఆకట్టుకునే క్రమంలో కాంగ్రెస్ ఎంపీ షెల్జా కుమారి ఇప్పటికే దళిత ముఖ్యమంత్రి అభ్యర్థిగా రేసులో ఉన్నారు. ఇప్పుడు ఆప్‌తో జట్టుకడితే.. హర్యానా ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలన్నది ఆ పార్టీ నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతుంది. అసలే సొంత పార్టీలోనే షెల్జా కుమారి నుంచి సీఎం సీటుకు ముప్పు ఎదురవుతుంటే, మరో తలనొప్పి వ్యవహారం ఆప్ రూపంలో ఎందుకు తెచ్చుకోవాలి అన్నదే హుడా ఆలోచనగా కనిపిస్తోంది.కాంగ్రెస్‌కు జమ్మూలో నేషనల్ కాన్ఫరెన్స్ తోడవ్వడంతో అక్కడ ఆ పార్టీకే గెలుపు అవకాశాలు చాలా వరకు కనిపిస్తున్నాయి. మరోవైపు.. ఆర్టికల్ 370 రద్దును కూడా అక్కడి ప్రజలు వ్యతిరేకించారు. దీంతో అక్కడ మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే.. ప్రస్తుతం రెండు చోట్ల కూడా బీజేపీ గడ్డు పరిస్థితులనే ఎదుర్కొంటోందనే చెప్పాలి. అయితే.. ఈ రెండు రాష్ట్రాల్లో కూడా బీజేపీకి వ్యతిరేక ఫలితాలు వస్తే.. ముందు ముందు జరగబోయే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపైనా ఆ ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

# 45 మంది కార్పొరేటర్లు టీడీపీ గూటికి



**నెల్లూరు-సూర్య వాస్తవం:**

కష్టకాలంలో వారంతా పార్టీ వెన్నంటే ఉన్నారు అధికారంలోకి వచ్చేందుకు ఐదేళ్లపాటు తీవ్రంగా శ్రమించారు. గత ప్రభుత్వ లోపాలను ఎండగడుతూ.. అప్పటి అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడి కేసులు పెట్టించుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కష్టాలు నుంచి గట్టెక్కుతామని భావించారు. అయితే వారి ఆశలు అడియాశలవుతున్నాయి. గతంలో అధికార పార్టీలో ఉన్న వారంతా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలోకి వలస వస్తున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు కూడా వారి పెత్తనమే భరించాలా అని నాయకుల్ని నిలదీస్తున్నారు. ఇంతకీ ఆ పరిస్థితి ఎక్కడంటారా?నెల్లూరు జిల్లాలో గత అయిదేళ్లు వైసీపీ పెత్తనమే నడిచింది. జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలు వైసీపీ దక్కించుకుంది. నెల్లూరు నగరపాలక సంస్థలో ఉన్న 54 మంది కార్పొరేటర్లు వైసీపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే.. అప్పట్లో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అనేక సార్లు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు చేసి కేసుల పాలయ్యారు. ప్రత్యర్థుల వేధింపులు తట్టుకోలేక పలువురు సొంతూళ్లు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లి దాక్కోవాల్సి వచ్చింది.అలాంటి వారి ఎదురుచూపులు ఫలించి 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో తమకు మంచి రోజులు వచ్చాయని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అయితే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచిన ఆ పార్టీ నేతలు నిరాశనిస్పృహల్లోనే కనిపిస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సాయశక్తులా ప్రయత్నించిన తమకు సరైన గుర్తింపు లేదని వాపోతున్నారు. మరో పక్క వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు క్యూలు కడుతుండటం వారిని మరింత కలవరపరుస్తోంది.రాష్ట్రంలో అధికారం మారినప్పటి నుంచి అంత కాలం పెత్తనం చెలాయించిన వైసీపీ నేతలు పక్కచూపులు చూడటం మొదలుపెట్టారు. గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో టచ్‌లోకి వెళ్లి పార్టీ మారడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మంచి సమయం చూసుకొని అధికారికంగా సైకిల్ ఎక్కేందుకు ముహూర్తాలు సిద్ధం చేసుకున్నారు. అయితే పార్టీలో చేరేందుకు టీడీపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో మూడు నెలలపాటు ఎదురుచూపులు తప్పలేదు.ఇటీవలే ఇతర పార్టీ నేతలను ముఖ్యంగా వైసిపి నేతలను పార్టీలో చేర్చుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వైసీపీలో ఉన్న నేతలు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న 54 మంది కార్పొరేటర్లలో సుమారు 45 మంది పైగా తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. మరొక పక్క ఆర్యవైశ్య సంఘం నేత ముక్కాల ద్వారకానాథ్ కూడా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.ఇప్పటికే ఓసారి మంత్రి నారాయణ ద్వారా ద్వారకానాథ్ చేసిన ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయంట. ఏడు మంది కార్పొరేటర్లతో కలిసి ముక్కాల ద్వారకానాథ్ విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిశారు. చంద్రబాబు నాయుడుని కలిసి అనంతరం సోమవారం ఆయన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునే తంతు పూర్తవుతుందని సమాచారం.

అందుకు తగిన ఏర్పాట్లు పూర్తయ్యాయంటున్నారు. ఈ తతంగాలన్నీ తెలిసి జిల్లా తెలుగుదేశం శ్రేణులు తీవ్ర నిరాశకు లోనవుతున్నాయి. అంత మంది కార్పొరేటర్లను చేర్చుకుంటే ఆయా డివిజన్లలోని తమ పరిస్థితి ఏంటని టీడీపీ నేతలు వాపోతున్నారు.వైసిపికి కంచుకోటగా ఉన్న నెల్లూరు జిల్లాలో కూటమి అధికారంలోకి రావడంతో పరిస్థితి తారు మారవుతోంది. తమ హయాంలో చేసిన అక్రమాల నుంచి తప్పించుకోవడానికి.. వేధింపుల నుంచి బయటపడటానికి పార్టీ మార్పు శరణ్యమని వైసీపీ నేతలు భావిస్తున్నారు. అదే సమయంలో 40 శాతం ఓటు బ్యాంకు దక్కించుకున్న వైసీపీని పూర్తిగా బలహీనపర్చడానికి టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది.దాదాపు ఐదేళ్లపాటు నాటి అధికార వైసిపి నుంచి ఎన్నో అవమానాలు భరించి అక్రమ కేసులు పెట్టించుకుని.. అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని అతి కష్టం మీద పార్టీ జెండాను భుజాన మోసారు సింహపురి తమ్ముళ్లు.. ఎలాగైనా సరే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగు తమ్ముళ్లు రాత్రింబవళు కష్టపడ్డారు. ఎన్నికల ముందు సర్వం ధారపోసి ఎలాగైనా సరే తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని కృషిచేశారు. కూటమి అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నా నేటికీ తమ్ముళ్లలో అధికారంలోకి వచ్చిన ఆనందం కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా నెల్లూరు సిటీ నియోజకవర్గం లో దారుణమైన పరిస్థితి కనిపిస్తుంది. పార్టీ కోసం శ్రమించిన ఎందరో తమ్ముళ్లు నేడు తీవ్ర అసంతృప్తిలో రగిలిపోతున్నారు. అధికారంలోకి వచ్చిన తమను పట్టించుకునే నాయకుడే కరువయ్యాడని ఆరోపిస్తున్నారుఓవైపు నగర ఎమ్మెల్యే, మంత్రి నారాయణ కార్యకర్తల కోసం తాను అనేక పనులు చేస్తున్నానని.. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం, అనేక పనులను చేసి పెడుతున్నానని చెబుతున్నా.. కొందరు నేతలు మాత్రం అసలు అధికారంలోకి వచ్చామా లేదా అనే సందేహంలోనే గడుపుతున్నారు. నగరంలో ఎలాంటి పనులు కావాలన్నా బూత్ స్థాయిలో గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని బట్టి మంత్రి ఆంతరంగికులు పనులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందరు శ్రమిస్తేనే నారాయణకు 70 వేలకు పైగా మెజార్టీ లభించిందని, కానీ మెజారిటీ తగ్గిన చోట అక్కడి నేతలకు ఎలాంటి పనులు జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.మరోవైపు చేరికలపై కూడా టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు వైసిపిలో అధికారం అనుభవించిన పలువురు నేతలు అతి త్వరలోనే తెలుగుదేశం పోటీకి వస్తున్నారన్న సమచారంతో వారంతా కలవరం చెందుతున్నారు. అలాంటి వారంతా పార్టీలోకి వస్తే ఇంతకాలం అవమానాలు, అక్రమ కేసులను ఎదుర్కొన్న తమ పరిస్థితి ఏమిటని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం పూర్తిస్థాయిలో పున: పరిశీలించి చేరికల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

# భారీగా తగ్గనున్న లిక్కర్ ధరలు




**రాజమండ్రి-సూర్య వాస్తవం:** ఏపీలోని మందు బాబులకు త్వరలోనే ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. ఇన్నాళ్లు మద్యం ధరలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్న వారికి బిగ్ రిలీఫ్ దక్కనుంది. అవును.. ఏపీలో మద్యం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.ఆంధ్రప్రదేశ్ నూతన మద్యం పాలసీపై కసరత్తు దాదాపు ముగిసింది. 2014 నుంచి 2019 మధ్య అమల్లో మద్యం పాలసీని అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మద్యం పాలసీ అమల్లోకి వస్తే మందు బాబులకు రిలీఫ్ దక్కనుంది. అటు ఎన్నికల సమయంలోనూ తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు ప్రకటించారుకొత్త లిక్కర్ పాలసీ అమల్లోకి వస్తే.. మద్యం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కంటే తక్కువగా మద్యం ధరలు ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీని అధ్యయనం చేసినట్టు తెలుస్తోంది.అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు ఏపీలో అమలవుతున్న మద్యం పాలసీ సెప్టెంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీపై కూటమి ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. అతి త్వరలోనే దీనిపై ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది.కొత్త పాలసీపై ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. 17వ తేదీన కేబినెట్ సబ్ కమిటీ ఆఖరి సమావేశం జరగనుంది. ఈ నెల 18న జరిగే కేబినెట్ భేటీలో కొత్త లిక్కర్ పాలసీ ప్రతిపాదనలను ఉంచాలని సబ్ కమిటీ నిర్ణయించింది. కేబినెట్ ఆమోదం తర్వాత కొత్త పాలసీని ప్రకటించే అవకాశం ఉందిగత ప్రభుత్వం మద్యం విధానాన్ని పూర్తిగా అస్తవ్యస్తంగా చేసిందని.. కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సొంత ఆదాయం పెంచుకునేందుకే మద్యం విధానం రూపొందించారని ఆరోపించింది. గత ప్రభుత్వ మద్యం విధానం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని.. అందుకోసమే కొత్త లిక్కర్ పాలసీ ఏర్పాటు చేస్తున్నామని కూటమి నేతలు చెబుతున్నారుగత ప్రభుత్వం మద్యం విధానాన్ని పూర్తిగా అస్తవ్యస్తంగా చేసిందని.. కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సొంత ఆదాయం పెంచుకునేందుకే మద్యం విధానం రూపొందించారని ఆరోపించింది. గత ప్రభుత్వ మద్యం విధానం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని.. అందుకోసమే కొత్త లిక్కర్ పాలసీ ఏర్పాటు చేస్తున్నామని కూటమి నేతలు చెబుతున్నారు.



## ఆటో ఢీకొని వృద్ధునికి తీవ్ర గాయాలు

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :** ఆటో ఢీకొని వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం సాయంత్రం నిమ్మనపల్లి మండలంలో జరిగింది. ఘటనపై పోలీసులు, బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి.. నిమ్మనపల్లి మండలం తబలం పంచాయతీ, ఉంటా వారి పల్లెకు చెందిన శ్రీకృష్ణుడి ఆలయ పూజారి జి రెడ్డప్ప స్వామి (70) బైకులో సొంత పనిమీద వాల్మీకి పురానికి వెళుతుండగా మార్గమధ్యంలోనే వలస పల్లె వద్ద ఆటో బైకును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. కాళ్లు చేతులు విరిగి రెక్కపు మడుగులో రోడ్డుపై పడి ఉన్న బాధితున్ని స్థానికులు గుర్తించి వెంటనే 108లో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు స్వామిని రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు..

## దారి కాసి మహిళపై మరో మహిళ దాడి

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :** తన భర్తకు ఫోన్ చేసిందన్న కోపంతో ఓ మహిళ మరో మహిళపై దారి కాశీ కిరాయిలతో దాడి చేయించి తీవ్రంగాగాయ పరచింది. గుర్రంకొండ మండలంలో సోమవారం జరిగిన ఘటన వివరాలు.. గుర్రంకొండ మండలంలోని సరిమడుగు గ్రామం, గుండ్లగుట్ట తండాకు చెందిన రామాంజులు నాయక్ భార్య సుకన్య23, అదే ఊరికి చెందిన లావణ్య భర్త బాబు నాయక్ కు ఫోన్ చేసిందని అతని భార్య లావణ్య అనుమా నించింది. ఇద్దరి కిరాయి యువకులను బయట నుంచి రప్పించి ఆ యువకులతో ఊరి వద్ద దారి కాసి సుకన్యపై విచక్షణ రహితంగా దాడి చేయించింది. ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితిలోకి వెళ్లిన సుకన్యను స్థానికులు గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు వెంటనే వచ్చి చికిత్స నిమిత్తం హుటాహుటిన 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. ఘటనపై బాధితురాలు ఫిర్యాదుతో గుర్రంకొండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధు రామచంద్రుడు తెలిపారు.



## కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ : ఎస్సై లోకేష్ రెడ్డి

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :** కర్ణాటక మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండలంలోని ఇర్రివారిపల్లి కు చెందిన రామలింగయ్య(50) కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను అక్రమంగా తీసుకు వచ్చి స్థానికులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి, రామ లింగయ్య ఇంటి వద్ద సోదాలు జరపగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న 90 ఎం ఎల్ టెట్రా ప్యాకెట్లు 40 పట్టుబట్టడంతో స్వాధీనం చేసుకొని నింధితున్ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనంతరం అక్రమ మద్యం విక్రయాలపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశామన్నారు.



## గంగమ్మ ఒడిలో గౌరీ పుత్రుడు

**- వ్యాలీ గ్రీన్ గార్మెంట్ గణనాథుడి నిమజ్జనం**





**పామిడిరూరల్- సూర్య వాస్తవం:**

పామిడి మండలం గజరాంపల్లి వినాయక చవితి పండుగ,సందర్భంగా పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామంలో ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో రెండు చోట్ల వినాయ కులను ఏర్పాటు చేసి వేద పండితులచే పూజా కార్యక్రమంను నిర్వహించి పరిశ్రమంలో ఉన్నటువంటి ఉద్యోగులకు వినాయకుని ఆశీస్సులు ఉండాలని, పూజా కార్యక్రమంను వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమళ్ళ మమతా రెడ్డి, పెరుమాళ్ళ జీవానంద రెడ్డి నిర్వ హించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన తర్వాత వినాయకుని నిమజ్జనం సోమవారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గజరాంపల్లి గ్రామం నుండి పొగరురు గ్రామం వరకు వాలి గ్రీన్ గార్మెంట్ యువత, మహిళలు సాంస్కృతి నృత్యాలు చేస్తూ స్వామి వారిని ఊరేగింపుగా కొనసాగారు. ఈ కార్యక్రమం చూపరులకుఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కనుల పండుగ వాతావరణం నెలకొంది. పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్కకుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శివపార్వతుల కుమారుడైన టువంటి వినాయకుని వేడుకున్నానన్నారు. తొమ్మిది రోజులు పూజా కార్యక్రమం నిర్వహించి 9వ రోజు వినాయకుని నిమజ్జనం నిర్వహించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతి సామరస్యమే మొహమ్మద్ ప్రవక్త సందేశం

**- అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్**



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:**

హిందూపురం పట్టణంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో మీలాదున్నబీ సందర్భంగా ముస్లిమేతర సోదరులతో ఇస్లాం ప్రవక్త మొహమ్మద్ వ్యవహార సరళి పుస్తకం పునరావిష్కరణ చేశారు.ఉర్దూ మూలం మౌలానా ఖాలిద్ సైఫుల్లాహ్ రహ్మానీ,తెలుగు అనువాదం ముహమ్మద్ అజీజుర్రహ్మాన్ రచించిన ఈ పుస్తకం పునరావిష్కరణ కార్యక్రమం మైనారిటీ డేవలెప్మెంట్ అధ్యక్షుడు ఉబెదుల్లా హుసేన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈకార్యక్రమంలో హిందూపురం పట్టణ న్యాయమూర్తి శ్రీధర్ ఆవిష్కరించారు అనంతరం హిందూపురం సర్కిల్ ఇన్స్ పెక్టర్లు రాజగోపాల్ నాయుడు.

ఆంజినేయులు. కరీం బాషా.జనార్ధన్ వారితో ఆవిష్కరించారు అనంతర గులాబీ పువ్వును స్వీట్స్ పంచి మొహమ్మద్ ప్రవక్త శాంతి సందేశాలు వినిపించారు. మానవులను అజ్ఞాన అంధకారాల నుండి రక్షించి, వారి ఇహ, పర సాఫల్యం కోసం కృషిచేసిన మహా పురుషుడు ముహమ్మద్ ప్రవక్త మానవులంతా ఒక్కటే, మనషికి మనిషికి మధ్య ఎలాంటి వ్యత్యాసం కానీ, ఆధిక్యం కానీ లేదు. అందరూ సమానమే, అందరూ ఒక తల్లి-తండ్రి బిడ్డలే అన్నది ఆయన సందేశం. మానవ సమాజంలో మనుషుల మధ్య ఉచ్చ నీచాలకు, హెచ్చుతగ్గులకు ఎంతమాత్రం ఆస్కారం లేదు. ఆధిక్యతకు, గౌరవానికి అసలైన కొలమానం నీతి, నిజాయతీలే అన్న ఆ మహనీయుని ప్రవచనం మానవ సమానత్వానికి, సామరస్యం, సోదరభావాలకు నిలువెత్తు నిదర్శనం. సాటి మానవుల ధనప్రాణాలను హరించడం, గౌరవ మర్యాదలకు భంగం కలిగించడం, మనోభావాలను గాయపరచడం, వారి హక్కులను కాజేయాలనుకోవడం మహా పాతకమన్నారాయన.రుజుమార్గం శ్రామికుని స్వేద బిందువుల తడి ఆరకముందే అతని వేతనం చెల్లించి వేయాలన్న హితోపదేశం కార్మికలోకం పట్ల ఆ మహనీయునికి ఉన్న కరుణకు తిరుగులేని సాక్ష్యం. మహిళలను గౌరవించా లని, వారి పట్ల చులకన భావం కూడదని ముహమ్మద్ ప్రవక్త విస్పష్టంగా ప్రకటించారు. స్త్రీ మీకు జన్మనిచ్చిన తల్లి, ఆత్మీ యత కురిపించే చెల్లి, ప్రేమను పంచే ఇల్లాలు. అంతేకాదు, తల్లి పాదాల కింద స్వర్గం ఉంది. ఆమెను ప్రేమించి, సేవించి మాత్రమే స్వర్గార్హత సాధించవచ్చని స్త్రీజాతి గౌరవాన్ని, ఘన తను, ఔన్నత్యాన్ని పతాక స్థాయికి చేర్చారు ప్రవక్త. ‘గుడ్డి వారు, చూడగలిగేవారు సమానం కానట్లే, జ్ఞానులు, జ్ఞాన విహీనులు సమానం కాలేర’ని ప్రకటించారు.

పారేనది ఒడ్డున ఉన్నప్పటికీ నీటిని వృథా చేయరాదని ఉద్బోధించారు. వృక్షసంపదను నాశనం చెయ్యకూడదని, ప్రకృతి సమతుల్యతకు, మానవాళి మనుగడకు అడవుల పరిరక్షణ అత్యంత అవసరమని పర్యావరణ స్పృహను జాగృతం చేశారు. మానవులంతా సమానులు, సోదరులు ప్రాంతం, వంశం, వర్ణాల రీత్యా ఎవరూ గొప్పవారు కాదు.ప్రతి వ్యక్తి తన జీవితంలో చేసిన క్రియలకు ప్రతిఫలాన్ని పరలోకంలో పొందుతాడు. తల్లి పాదాల క్రింద స్వర్గం ఉంది- తండ్రి స్వర్గానికి ద్వారం. వారిసేవ ద్వారానే స్వర్గం పొందగలం. బంధుత్వ సంబంధాలను త్రెంచకండి. పొరుగువాడు ఆకలితో బాధపడుతుండగా తాను మాత్రం కడుపునిండా భుజించేవాడు దైవ విశ్వాసి కాదు.అసత్యవాది, స్వర్గాన్ని పొందలేడు. మద్యం, జూదం, వ్యభిచారం నిషేధిం చబడ్డాయి. నైతికంగా ఉత్తములే మానవులలో ఉత్తములు.తమ భార్య పట్ల ఉత్తములే ముస్లిములలో ఉత్తములు.అజ్ఞాన కాలపు వడ్డీ నిషేధించ బడింది.పాలకుడు దైవాంశ సంభూతుడు కాడు. న్యాయ పాలన చేయని పాలకుడు దైవ శిక్షకు అర్హుడు.ప్రళయం వస్తున్నప్పటికీ మీ చేతిలో ఉన్న మొక్కను నాటండి.పారే నది ఒడ్డున ఉన్నా నీటిని వృథా చేయకండి.నీటి వనరులను కలుషితం చేయకండి.అనే మొహమ్మద్ ప్రవక్త దివ్య సందేశాలు అన్నారుఅఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆశయాలు ఇస్లాం సృష్టి కర్త జీవన విధానం అన్నారు. ప్రతి మసీదు దేవాలయం చర్చి గురుద్వార బౌద్ధ ఆరామాలను ఉచిత వైద్య శిబిరాలుగా అన్నార్థులకు లంగర్లుగా విద్యాలయాలుగా మారుద్దాంకుల మత వర్గ వర్ణాల అడ్డు గోడల్ని కూలుద్దాంమతోన్మాదాన్ని వివక్షా వైశమ్యా లను కూకటి వేళ్ళతో పెకలిద్దాంశాంతి సేవ సహనం సౌభ్రాతృత్వం మత సామరస్యం పరమత సహనం సోదరభావం అనే సుగుణాలు పరిమళాలు వెదజెల్లే విభిన్న పుష్పాల పూ తోటను సృష్టిద్దాం దేశభక్తి జాతీయసమైక్యత దేశ సుస్థిరత మానవత్వమ్ సమానత్వం అనే ఆచరణాత్మక వసుధైక కుటుంబాని ప్రపంచదేశాలకు తలదన్నే ఒక అఖండ భారతాన్ని నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘమ్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్. బిలాల్ ఆమీన్. జామియా సభ్యులు సిరాజ్. ఫ్రూట్ రహమాన్.మాజీ కౌన్సిలర్ జహీర్.జుబేర్ జమీర్. ఫైరోజ్ భేజా రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన**

**- పట్టణ ప్రాంతంలో పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యం:ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం -సూర్య వాస్తవం:** వైసీపీ ప్రభుత్వంలో అనంతపురం నగరంలో మూసివేసిన అన్నా క్యాంటీన్లను మళ్లీ తెరవబోతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈనెల 18వ తేదీన మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఓల్డ్ టౌన్ లోని గుత్తి రోడ్డు లో ఒక అన్న క్యాంటీన్, రైల్వే స్టేషన్ వద్ద ఒక అన్న క్యాంటీన్, బళ్లారి బైపాస్ లో మరో క్యాంటీన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే క్యాంటీన్లకి సంబంధించిన అన్ని పనులు పూర్తయినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రతి పేదవాడికి ఆకలి తీర్చడమే అన్నాక్యాంటీన్ ఉద్దేశం అని తెలిపారు. నగరానికి గ్రామీణ ప్రాంతాల నుంచి చాలామంది కూలీలు వస్తుంటారని.. అలాగే ఎక్కువమంది ఆకలితో ఇబ్బంది పడుతుంటారని.. ఇలాంటి పరిస్థితుల్లో ఐదు రూపాయలకే వారికి నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో ఈ క్యాంటీన్లను గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. అయితే వైసిపి కక్ష సాధింపులో భాగంగా.. టిడిపికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో ఆ క్యాంటీన్లను రద్దు చేశారన్నారు. అప్పుడు నిర్మించిన అన్న క్యాంటీన్లన్నీ శిథిలావస్థకు చేర్చారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని ప్రారంభిస్తామని చెప్పామని.. ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. 18వ తేదీన మూడు క్యాంటీన్లను ప్రారంభిస్తామని... రానున్న రోజుల్లో ఇంకా అవసరం ఉన్న చోట కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయండి: ఎమ్మెల్యే

**రాప్తాడు-సూర్య వాస్తవం:**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల క్యాన్సర్ బాధితులు ఎక్కువగా కనిపిస్తున్నారని వారి కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం అనంతపురం రూరల్ మండలం పాపంపేట ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రే ఎస్.వి.ఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజల అనారోగ్యం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపాత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా అవసరం ఉందన్నారు. అయితే ప్రైవేటు ఆసుపత్రులు వ్యాపార కోణంలో కాకుండా ప్రజలకు సేవ చేస్తున్నామన్నభావంతో ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ బాధితులు ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. పేదవాళ్లు మెరుగైన వైద్యం కోసం మహా నగరాలకు వెళ్లాలంటే చాలా ఖర్చు



భరించాల్సి వస్తుంది. అందువలన జిల్లాకు ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయించాలని మంత్రి సత్యకుమార్ ను కోరారు. అలాగే చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం కోసం బెంగళూరు, హైదరాబాద్ వెళ్లాలంటే సరిఅయిన వైద్య పరికరాలు ఉన్న ఆంబులెన్స్ లు లేక ఇబ్బంది పడుతున్నారు.అందుకు ప్రభుత్వమే ఆంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా సానుకూలంగా స్పందించారు.సాధ్యమైనంత వరకు ఈ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలి

**- నగరంలో ఏఐఎస్ఎఫ్ సంఘం బలోపేతం కోసం కృషి చేయాలి**
**- విద్యా ప్రయివేటికరణ, కార్పొరేట్, కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి**
**- ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర నూతన కౌన్సిల్ ఎన్నిక**




**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర సమితి సమావేశం నగర అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్షతన నగర నిర్మాణ మహాసభలు నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుళాయి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణయ్య కుళ్లాయి స్వామి మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి విద్యార్థి నాయకులకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీలల్లో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి వాటిని కింద స్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసే పద్ధతులలో దేశ స్వతంత్రం కోసం పోరాడిన నాయకుల భగత్‌సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో తీసేసి స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చంపిన సావర్కర్ చరిత్రను పాఠ్యాంశాల్లో తీసుకురావడానికి తప్పుబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు.. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు నగర అధ్యక్షులుగా మంజునాథ్ ఉపాధ్యక్షులుగా రాధా జ్యోతి హరికృష్ణ నగర ప్రధాన కార్యదర్శిగా ఉమా మహేష్ నగర ఉపాధ్యక్షులుగా తారక్ సమీర్ నగర కోశాధికారిగా నాని 19మంది కార్యవర్గ సభ్యులు 37కౌన్సిల్ సభ్యులతో నూతన కౌన్సిల్ ని ఎన్నుకునట్లు తెలిపారులి

# కదిరిలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ పండుగ

**- పట్టణంలో మీలాద్ కమిటీ భారీ ర్యాలీ**
**- పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**
**- మాజీ ఏంఎల్ఏ అత్తర్ చాంద్ బాషా**
**- వాల్మీకి పవన్ కుమార్**



**కదిరి -సూర్య వాస్తవం:** మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా కదిరి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. అత్తార్ చాంద్ బాషా, జగత్ ప్రవక్త, చిట్టచివరి ప్రవక్త, సహనశీలుడు, సర్వ మానవజాతికి దిక్సూచి అయిన మహమ్మద్ సొల్లెల్లాహు అలైహి వారి జన్మదిన సందర్భంగా పట్టణంలో మిలాద్ కమిటీ శాంతి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలి అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ బీద, ధనిక, జాతి భేదం, వర్ణభేదం, లేకుండా అందరూ సమానులే అని, ఒకే వరుసలో నిలబెట్టిన మహోన్నత ప్రవక్త , సమాజంలో మహిళలకు సముచిత స్థానం, ఆస్తిలో హక్కు ఉండాలని తెలిపిన వారు, పరమత సహనాన్ని, వ్యక్తుల గురించి చెడుగా మాట్లాడం గాని, చాడీలు చెప్పడం గాని చేయరాదని, దానధర్మాలు చేసి మాన వులను అదుకొని, శాంతి, సౌభ్రాతత్వం కలిగి జీవనం సాగించాలని,కోరిన మహానుబావులు మహమ్మద్ ప్రవక్తఅని, ఆ జగత్ ప్రవక్త అల్లాహ్ ప్రతి మానవులకు జగత్ ప్రవక్త వారు చూపిన బాటలో, పద్ధతిలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఎం ఎస్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కె ఎస్ బహవుద్దీన్, అల్పా ముస్తఫా, హిదయాత్, కటిక ఖాదర్ బాషా, మత పెద్దలు, కుటాగుళ్ల దర్గా పీఠాధిపతి సయ్యద్ ఉబేదుల్లా హుసేని, హఫీజ్ హబీబుల్లా హఫీజ్ షామీర్ భాష, ఖాజీ అన్సార్ బాషా, మీలాద్ కమిటీ నిర్వాహకులు కర్నూల్ జంషీద్, మక్బుల్ అలీ ఖాన్, నిజాం, ఖితాబ్, మన్సూర్, తుమ్మల ఇలియాజ్, వైసిపి నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, పూల శ్రీనివాసరెడ్డి, మత పెద్దలు, ముస్లిం మైనారిటీలు,అన్ని పార్టీల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇతర మతాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు తదితరులు, భారీ సంఖ్యలో పాల్గొని శాంతి ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన వారందరికీ భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శాంతి ర్యాలీని పోలీస్ బందోబస్తు ఏర్పాటు, పర్యవేక్షణ చేసిన అర్బన్ సిఐ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**-ర్యాలీ అనంతరం యువకుల రక్తదానం**

ర్యాలీ అనంతరం నాన్న దర్గా సమీపంలోని అమీనియా మసీదులో మీలాట్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ రక్తదానం శిబిరంలో యువకులు ఉత్సాహంగా పాల్గొనే సుమారు 50 మంది రక్తదానం చేసినట్లు రక్తదాన శిబిరా నిర్వాహకులు ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ వైద్య సిబ్బందికి సన్మానం చేశారు నిర్వాహకులు మక్బూల్ అలీ ఖాన్, అలీ,మహమ్మద్ ఖాసిం, అఫ్జల్, తెలిపారు.







# ప్రపంచ ఓజోన్ పొర రక్షణ దినోత్సవం

**-వాతావరణ కాలుష్యాన్ని నివారించి**
**ఓజోన్ పొరను రక్షించే భాద్యత ప్రతి ఒక్కరిది**
**-సామాజిక వేత్త రాయదుర్గం బియ్యం నాదల్**



**రాయదుర్గం -సూర్య వాస్తవం :** శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనాల ప్రకారం ఓజోన్ పొర క్షీణతకు కారణం మానవ కార్యకలాపాల వల్ల వాతవరణ కాలుష్యాల ప్రభావ ఫలితంగా ఓజోన్ పొరకు రంధ్రం ఎక్కువ పడినట్లయితే సూర్యుడి నుంచి అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమ్మీదకు ప్రసరించి మానవజాతికి, సమస్త జీవజాతులకు ప్రమాదకరంగా మారుతాయని, ప్రపంచ ఓజోన్ పొర రక్షణ దినోత్సవం సెప్టెంబర్ 16న నిర్వహిస్తారని రాయదుర్గం ,సామాజిక కార్యకర్త బియ్యం నాదల్ తెలిపారు. ముఖ్యంగా ఓజోన్ పొరను నాశనం చేసె రసా యణాలు నియంత్రించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రంచాలి. ప్లాస్టిక్ నియం త్రించాలి. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆక్సిజన్ పెంపునకు స్వచ్ఛ్ ఆంధ్ర కృషి చేయాలని ఓజోన్ పొరకు హానికలిగించే వస్తువులను, రసాయనాలను వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని హానికరమైన పనులు చేయకుండా ప్రకృతి వనరుల రక్షణకై పోరాటం చేయాలని ఓజోన్ పొర రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని పర్యావరణ పరిరక్షణకు - ప్రకృతి నియమాలకు కట్టుబడి ఉండాలని రాయదుర్గం సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ తెలిపారు.



# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన హెచ్ ఈశ్వరయ్య

**గుమ్మగట్ట -సూర్య వాస్తవం:** ఈ రోజు గుమ్మగట్ట మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హెచ్ ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలుసుకొని సాలువ పూలమాలతో సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో ఎం ఎం జె పి రాష్ట్ర ఉపాధ్యక్షులు , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిడి వన్నూరప్ప నేత్ర పల్లి మధ్యాన్ని, ఆర్ కొత్తపల్లి గోవింద్ టిడిపి నాయకులు బిఎస్పి నాయకులు ఉల్లిగప్ప సిపిఎం నాయకులు దుర్గప్ప కొల్లన్న బి టి పి మంజునాథ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిఐని కలిసిన జనసేన కార్యకర్తలు

**పామిడి-సూర్య వాస్తవం :** పామిడి పట్టణానికి కొత్తగా విచ్చేసిన నూతన సిఐ జనసేన నాయకులు కార్యకర్తలు పూలమాల శాలువాలతో స్వాగతం పలుకుతూ వివిధ కార్యక్రమాల్లు వివరించి అదేవిధంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని జనసేన నాయకులు కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులు జనసేన నాయకులు సీనియర్ నాయకుడు కె రాజు. కొట్టాల సూర్యనారాయణ. వడ్డే రాము. షేక్షావలి. నక్కల రామాంజనేయులు. నాలుగో వార్డ్. సూర్య. సాయి. మాబు, భాష, జిల్లు , సురేంద్రబాబు. వెంకటేశు. కొట్టాల రామాంజనేయులు. జనసేన నాయకుల మిత్రబృందం పాల్గొనడం జరిగినది.

## మసీదులకు కొత్త శోభ



**పామిడి-సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలో హజ్రత్ మొహమ్మద్ ప్రవక్త. జయంతి సందర్భంగా మసీదులు కొత్తశోభ సంతరించుకున్నాయి. మహమ్మద్ ప్రవక్త భూమి పైకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దేవదూతలు సతో షంతో జులూస్ ర్యాలీ నిర్వహించారని హదీస్ పేర్కొంటోంది. దానికి సంకేతంగా స్థానిక పామిడి పట్టణంలోని హజ్రత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా మదని( రాహమ్ తుల్లా అలై ) దర్గా నుండి మస్జిద్ వరకు గంధం వేడుక ఘనంగా నిర్వహించారు. అలాగే మోహమ్మద్ ప్రవక్త మూహే ముబారక్ పై గంధం నిర్వహించారు. ఈ వేడుకలో అల్హాజ్ మౌలానా ఫజ్లూర్ రహ్మాన్ మరియు ఇతర మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వసాల ప్రకారం ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మోహమ్మద్ ప్రవక్త ఎంపిక అయ్యారన్నారు. ముస్లిలందరూ పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్‌లో మోహమ్మద్ ప్రవక్త గురించి ప్రస్తావి ంచరన్నారు. ప్రవక్తను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించారన్నారు. అందుకే ప్రవక్త పుట్టిన పర్వదినాన్ని స్మరించుకుంటూ పండుగ జరుపు కుంటారని పామిడి ముస్లిం సోదరులు తెలిపారు.

## వరద బాధితులకు రిటైర్డ్ సిఐ ఆర్థిక సహాయం



**పామిడి-సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా సీఐగా రిటైర్డ్ అయినా వాల్మీకి నూర్ భాష. విజయవాడలో జరిగిన వరద బాధితుల సహాయక చర్యల్లో భాగంగా స్థానిక రామ్ రాజ్ కాలనిలో పర్యటించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు విశ్రాంత పోలీస్ అధికారి మరియు వాల్మీకి నూర్ భాష. అరె కటిక కులసంఘాల కో ఆర్డినేటర్ అయినా షెక్షావలి. తనవంతు సహాయముగా దాదాపు 200 కుటుంబలకు 2 లక్షల రూపాయల నగదు, చీరలు మరియు దుస్తులను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి విపత్తు సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయోబారాన్ని లెక్కచేయకుండా రాత్రి పగలు అనకుండా ఆయన పడిన కష్టాన్ని కొనియాడారు. ఇలాంటి విపత్తు సమయంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలొ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రజలను కాపాడటానికి ఎల్లవేళలా ముందుంటారని పామిడి కి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా తెలిపారు.

## మంత్రి సత్యకుమార్ పుట్టినరోజున అన్నదానం





**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** కడప పట్టణంలోని స్థానిక రిమ్స్ హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు సందర్భంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిమ్స్ సిప్పండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు సత్య కుమార్ పై ఉన్న అభిమానంతో ఇంతటి గొప్ప కార్యం చేయడం అందులో నేను భాగస్వామ్యం పొందడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభా బాయ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని మరియు మీ అభిమాన నాయకులు గాని హీరో హీరోయిన్లు జన్మదినాలను సేవా మార్గంలో జరుపుకోవాలని పిలుప ునిచ్చారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ కు బీద పరిస్థితిలో ఉన్న వాళ్ళు వస్తారు కాబట్టి వాళ్లకి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ఊరటను ఇస్తాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హాస్పిటల్‌కు వచ్చిన 400 పైగా మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆర్.ఎం.ఓ శ్రీనివాసులు, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్, బిజెపి కార్యకర్తలు రాఘువ, అంబిక, బాలకృష్ణ, సంస్థ సభ్యులు, రిమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన పెద్ద దర్గా సాహెబ్...



కడప -సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ ఆంధ్రరాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్‌తో కడప అమీన్ పీర్ ( పెద్ద దర్గా) పిఠాధిపతి హాజరత్ " ఖ్వాజ సయ్యద్ షా అరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సెని".

## అయోధ్యకు బయలుదేరిన.. కోదండ రామాలయం సేవా సమితి సభ్యులు

### - 14 రోజుల పాటు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్న సమితి సభ్యులు




**కడప బ్యూరో- సూర్యవాస్తవం:** అయోధ్యలోని రామ్ లీలాలో కొలువైన శ్రీరామచంద్రుడి చెంతకు కడపకు చెందిన రామభక్తులు బయలుదేరి వెళ్లారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న శ్రీ కోదండ రామాలయం సేవా సమితి సభ్యులు సోమవారం కడప నుంచి అయోధ్యకు బయలుదేరారు. కడప నుంచి గూడూరుకు బస్సులో వెళ్లి అక్కడి నుంచి అయోధ్యకు ట్రైన్ లో రామ్ లీలాకు చేరుకోనున్నారు. తొలుత రామ భక్తులు శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ ధార్మిక, ఆధ్యాత్మిక యాత్ర ఫలప్రదం కావాలని వేడుకున్నారు. కోడూరు ఎల్లాయ్యపల్లి లోని చిన్మయా మిషన్ కు చెందిన షీలానంద మాతాజీ పర్యవేక్షణలో శ్రీ కోదండ రామాలయం 100 రోజుల్లో కొత్తగా 12 పారిశ్రామిక నగరాలను నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఎనిమిది హై-స్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులు ఆమోదించామని గుర్తు చేశారు. 15కు పైగా మేడిన్ ఇండియా సెమీ హైస్పీడ్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ప్రారంభించామని పేర్కొన్నారు.

## కడప చెన్నై రహదారిపై లారీ దగ్ధం

### - మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది



**సిద్ధవటం -సూర్యవాస్తవం :** కడప-చెన్నై జాతీయ రహదారిపై లారీ ముద్దనూరు నుండి చెన్నైకి ఇసుక తీసుకెళ్తుండగా ఒక్కసారిగా ఇంజన్ లో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. మండలంలోని మాధవరం - 1 పరిసర ప్రాంతంలోని గ్యాస్ గోడౌన్ వద్దకు రాగానే లారీ ఇంజన్ నుంచి మంటలు చెలరేగాయి. విషయాన్ని గ్రహిం చిన లారీ డ్రైవర్ ప్రసాద్ కిందికి దిగాడు. ఈ మేరకు పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి లారీ దగ్ధమయ్యింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్, సిద్దవటం ఎస్సై చిరంజీవి చేరుకుని ప్రమాదకటనపై విచారించారు. ఈ సంఘటనతో కడప - చెన్నై జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల వాహనాలు పూర్తిగా నిలిచి పోయాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## గణేషుని పూజలో వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు రెడ్డి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** మున్సిపాలిటీ పరిధిలోని మునిసిపల్ పార్కు సమీపంలో వున్న శ్రీరామ అపార్ట్మెంట్ వద్ద శ్రీవరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని పూజించారు. అసోసియేషన్ సభ్యులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నాగేష్, గౌస్, విజయ్, తరుణ్, రాజశేఖర్ , వైఎస్ఆర్సీపీ యువ నాయకులు ద్వార్శల గురునాథ్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మన భారతదేశం మతసామరస్యానికి ప్రతీక

### -మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగుజాడల్లో నడవాలి
### -మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష

**కడప బ్యూరో - సూర్యవాస్తవం :**

నగరంలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని అల్మాస్ పేట నుండి 1వ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా, 7 రోడ్ల మీదుగా, ఎన్టీఆర్ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ బాషా తో పాటు మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.మన భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగుజాడల్లో నడవాలని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్. బి.అంజాద్ భాష అన్నారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ భాష మాట్లాడుతూ మన ప్రియతమ ప్రవక్త మహమ్మద్ సల్లేవుల్లాహు




వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా కూడా ముస్లిం సోదర సోదరీమణులున్నారో వారందరూ ఘనంగా ఆయన జన్మ దినోత్సవాన్ని "మీలాద్ ఉన్ నబీ" పేరుతో పండుగను జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉండే ప్రజలందరికీ, కడప నియోజకవర్గ ప్రజలందరికీ ముస్లిం సోదర సోదరీ మణులందరికీ "మీలాద్ ఉన్ నబీ" శుభాకాంక్షలు తెలియజేసు న్నానన్నారు. మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అల్లా పంపిన చివరి ప్రవక్తగా పంపడం జరిగిందని అన్నారు. ఆ ప్రవక్త కేవలం ముస్లింలకే కాకుండా యావత్తు మానవాళికి ప్రవక్తగా పంపడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఒక మనిషి జీవన శైలిని భూమిపై సన్మార్గంలో కొనసాగించాలని చెప్పి పూర్తిగా ఆయన తెలియ పరచడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ప్రతి ఒక్కరు కూడా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించడం జరిగిందని చెప్పారు.

# ఘనంగా మిలాద్ -ఉన్ -నబీ వేడుకలు






**కడప -సూర్య వాస్తవం:**విలాద్ ఉన్ నభి సందర్భంగా విలాద్ జూలూస్ ఆధ్వర్యంలో కడప లో భారీ ర్యాలీ.కడప అల్మాస్ పేట సర్కిల్ నుంచి ప్రారంభంమైన ర్యాలీ...చిలకల బావి, రెండో గాంధీబొమ్మ, వన్ టౌన్ సర్కిల్, గోకుల్ సర్కిల్, 7రోడ్స్, పాత బస్టాండ్ సర్కిల్ మీదుగా గుంతబజార్ వరకు కొనసాగిన ర్యాలీ.మహమ్మద్ ప్రవక్త స్మరిస్తూ కొనసాగిన ర్యాలీ...ముఖ్య అతిథిగా. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు.. వివిఎస్అమీర్‌బాబు,ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు నాయకులు , హిమాములు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు వేలాది మంది సంఖ్యలో పాల్గొన్నారు.



**కడప రవీంద్ర నగర్‌లో** ఉన్న రాజ్ ఫంక్షన్ హాల్ ఫజర్ నమాజ్ తర్వాత ఫాతిహా చేసి పీఠాధిపతి హుస్సేనీ భాషా షామీరి ఫాతి హాసదింపులు నిర్వ హించారు. ఆ తర్వాత డాక్టర్ అబ్దుల్లా అలియాస్ అక్మల్ ఎంబిబిఎస్ అన్నదానం కార్యక్రమం ప్రారం భించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ మైనార్టీ నాయకులు అమీర్ బాబు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పేరుతో బార్మి అన్నదాన కార్యక్రమం చేసి అందరికీ వడ్డించడం జరిగింది. ప్రతి సంవత్సరం మొహమ్మద్ ప్రవక్త పేరుతో డాక్టర్ అక్మల్ మరియు తండ్రి ఫర్హతుల్ల బార్మి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నట్లు పీఠాధిపతి హుసేని భాష షామీరి మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో మైనార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు ఉపాధ్యాయులు అనేకమంది అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.

**కడప నగరం తాలింఘర్ అల్మాస్పేట** నుండి రెండు గాంధీ గోకుల్ సర్కిల్ మీదుగా ఏ రోడ్ మీదుగా




ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్న మసీదుకు చేరుకున్నారు.. ర్యాలీలో మొహమ్మద్ ప్రవక్త పేరుతో నాతియా మెహఫిల్ అలంకరించారు. ఈ ర్యాలీ పెద్ద ఎత్తున కొనసాగింది వందలాది మంది హాజరయ్యారు, మౌలానా మొహమ్మద్ అలీ బగ్దాది మరియు అనేక మత పెద్దలు సమక్షంలోనిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రముఖులు అమీర్ బాబు, నజీర్ అహ్మద్, అలీ ఖాన్ (న్యాయవాది), సలావుద్దీన్, మహమ్మద్ అలీ, డాక్టర్ నజీముద్దీన్, నాసిర్ అలీ, వీళ్లతో పాటు ముస్లిం మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో ఎలాంటి ప్రమాదాలు అవాంఛన్లు జరగకుండా ట్రాఫిక్ తో ఇబ్బంది పడకుండా బార్డర్ టు బార్డర్ సంబంధించిన పోలీసు అధికారులు వాళ్ల సిబ్బందితో బందోబస్తు నిర్వహించి ర్యాలీతో రావడం ముగించే వరకు బందోబస్తు నిర్వహించారు.



**ప్రొద్దుటూరులో:** సోమవారం ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినం మిలాద్ ఉన్ నబీని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు స్థానిక మైదుకూరు రోడ్డులోని నూరుల్లా ఫంక్షన్ హాల్ నుండి సుందరచారుల వీధిలోని ఆసార్ షరీఫ్ దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తాదులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు వివిఎస్ ముక్తియర్, అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ పట్టణాధ్యక్షులు బొల్లవరం భాష, సభ్యులు ఇలియాస్ ఖురేషి, స్వర్ణకారుల సంఘం ఇలియాస్, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### మిలాద్ సందర్భంగా అన్నదానం



ఈద్ మిలాడ్ ముబారక్ సందర్భంగా సోమవారం పెయింటర్ ఫరూఖ్ సహకారంతో ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో యాచకులకు, వృద్దులకు, సాధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ సునీల్ కుమార్, నారాయణ రెడ్డి, చరణ్, శ్రీకాంత్ న్యాయవాది సుమంత్ పాల్గొన్నారు.



**దువ్వూరులో:** మహామ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్-ఉన్-నబి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలో ముస్లింలు మీలాద్‌బిఉన్‌బినబీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.మహమ్మద్ ప్రవక్త పేరును స్మరించుకుంటూ, భక్తి గీతాలు పాడుకుంటూ ఉర్దూ పాఠశాల వద్ద నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిలో




జ్యూస్ పంపిణీ,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**హిందూపురం టౌన్‌లో:** మీలాద్- ఉన్ -నబీ హిందూపురం అహల్ సున్నత్ జమాత్ మస్జిద్ కమిటీ మేళ పురం ముతవల్లి జి సాదిక్ వలి ఆధ్వర్యంలో హిందూపురం ముస్లిం సోదరులు సోమవారంఅత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు స్థానిక మసీదులో రాష్ట్ర ప్రజలు సుఖ శాం తులతో ఉండాలని అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్వమత శ్రేయస్సు కోసం ముస్లీం సోదరులు హిందూపురంలో జండాలతో ర్యాలి నిర్వహించారు. మానవులందరికీ ప్రేమ, ఐక్యత సందేశాన్ని వ్యాప్తి చేసిన ప్రవక్త మొహమ్మద్ ప్రవక్త అని ఆయన జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 16 వ తేదీన మీలాద్- ఉన్ -నబీ పండుగను జరుపుకోవడం జరుపుకున్నాము అని కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు మీలాద్- ఉన్ -నబీ పండుగ శుభాకాంక్షలు తెలుప ుకున్నారు. ఈ కార్యక్రమంలో మేళాపురం సున్ని జామియా మస్జిద్ కమిటీ ముతవల్లి జి సాదిక్ వలి సాని ముతవల్లి ఖాజీ అల్లాబకష్, సెక్రటరీ సయ్యద్ షాబుద్దీన్. జాయింట్ సెక్రటరీ దాదా మహమ్మద్, ట్రెజరర్ బాబా ఫకృద్దీన్, సాబ్జాన్, సయ్యద్ నజీర్ అహమద్, నౌషద్, నాయకులు ఆర్ ఏం ఏస్ షఫీవుల్లా మాజీ, ఎమ్మెల్యే ఘని సాబ్, గౌసియా మస్జిద్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురంలో:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం



సందర్భంగా మిలద్ ఉన్ నబీలో భాగంగా ప్రజలకు శాంతి కలగాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు అనంతపురం పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా భారీ ఎత్తున దర్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు. వారి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూ చించారు. మహమ్మాద్‌ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్థకం చేయాలని కోరారు.

## రాబోవు ఐదు సంవత్సరాలు

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాను : మండిపల్లి

**- లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన మంత్రి**

**- ప్రభుత్వ కార్యాలయంలో ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వద్దండి**

**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం:** రాబోవు ఐదు సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సభలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం పనిచేస్తామని రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. గడిచిన 90 రోజుల్లో త్రాగునీర కోసం 56 బోర్లు వేసామని వారం రోజుల్లో 100 కోట్లు నిధులకు కలెక్టర్ సిద్ధంగా ఉన్నారని, కలెక్టర్ స్పెషల్ గ్రాండ్ కింద 15 కోట్లతో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పనులు కార్యకర్తలకు ఇచ్చేదానికి సిద్ధంగా ఉన్నామని త్వరలో రాయచోటి లో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని,గువ్వల చెరువు ఘాట్ రోడ్డు శాశ్వత పరిష్కారం టన్నెల్ మంజూరుకు కేంద్ర ప్రభుత్వం మంత్రి నితిన్ ఘట్కారి ఉన్నారని త్వరలో కడప రాయచోటి ఫోర్ లైన్ హైవే రోడ్డు త్వరలో మంజూరుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ఏ మంత్రి ఆర్టీసీ బస్సులు ప్రారంభానికి నోచుకోలేదు ప్రభుత్వం ఏర్పాటు అయిన నెలల లోపే 740 బస్సులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా చేత ప్రారంభం చేయించారని రాబోయే రోజుల్లో 5000 వేల ఆర్టీసీ నూతన బస్సులు ప్రారంభిస్తామని ఈ ఘనత ఈ నియోజకవర్గ ప్రజలకే దక్కుతుందని అని అన్నారు.

**భావద్వాగానికి గురైన మంత్రి**




గత 22 సంవత్సరాలు రాజకీయాలలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని స్థానికంగా ఉండే నాయకులు నాపై ఎన్నో అపవాదులు వేశారని ప్రజల్లో వర్గం లేదని, డబ్బులు లేవని దుష్ప్రచారం చేశారు.అటువంటి వారికి నాపై నమ్మకం ఉంచి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి వారి నమ్మకాలను ప్రజలు వమ్ము చేశారని మీ రుణం ఎప్పటికీ తీర్చుకోవాలని అన్నారు. నేను మంత్రి అయినప్పటికీ ఎప్పటికీ ఒకేలాగా ఉంటానని గతంలో ఎలా ఉన్నానో అదే చొక్కాఅవే చెప్పులు, అదే స్టైల్ నాలో ఎటువంటి మార్పు రాదని రాముడు ప్రజలకు భరోసానిచ్చారు.

175 నియోజకవర్గాలలో రాయచోటి నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చానని గతంలో రాయచోటి నియోజకవర్గం ఏ నాయకుడు తీసుకురాని గుర్తింపు వచ్చిందని అన్నారు.ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వివిధ పనులలో నిమగ్నమై సమయానికి భోజనం తినకుండా ప్రజలకు ఎలాంటి పనులు చేస్తే మేలు జరుగుతుందని నిరంతరం వారి సంక్షేమం కోసం ఆలోచించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడు నెలలు మాత్రమే పూర్తయిందని రాబోయే ఐదు సంవత్సరాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు మరింత చేరువ వుతానన్నారు. గత ప్రభుత్వంలో పేదల భూములు లాక్కోవడం, భూములను ఆన్లైన్ నుంచి తొలగించడం, కొట్టడం, తిట్టడం వంటి అనేక సంఘటనలు జరిగాయని అవన్నీ దృష్టిలో ఉంచుకొని నేడు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సామాన్య ప్రజలకు కూడా గౌరవం కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. పనిచేయని అధికారులను సహించేది లేదని హెచ్చరించారు.

రాయచోటి నియోజకవర్గంలో శాశ్విత నీటి సమస్య పరిష్కరించేందుకు ఈ 90 రోజుల కాలంలో 56 నూతన బోర్లు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో 15 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కడప నుంచి రాయచోటి వరకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు, మండల యువ నాయకుడు మదన్ మోహన్, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు జయరాం, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి డాక్టర్ షఫీ నాయక్, అరిపుల్ల, రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.




# చర్యలు తీసుకోకపోతే తనిఖీలు ఎందుకు?

**రైల్వే కోదూరు- సూర్య వాస్తవం:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద సామాజిక తనిఖీలలో రైల్వే కోడూరు పట్టణంలో ప్రతి పంచాయతీలో అవక తవకలు చాలా వరకు జరిగినాయిని రైతులు ఆవేదన చెందుతున్నారు.రైల్వే కోడూరు 13,14వ తేదిన ఉత్కంఠ భరితంగా సాగిన జరిగిన తనిఖీల్లో 21పంచాయితీల్లో కూడా ఘోరంగా తప్పిదాలు జరిగాయని రైతులు తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. ముఖ్యంగా అనంత రాజుపేట పంచాయతీలో భార్యకు ఒక కార్డు నెంబరు 070222, భర్తకు ఒక కార్డు నెంబరు 070093 జాబు కార్డు చెరో కొకటి ఉన్నాయని తెలిపిన కూడా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్,ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోక పోవడం చాలా విడ్డూరంగా ఉందని రైతులు ఆరోపి స్తున్నారు. ఈ పంచాయతీలో ఉన్న మామిడి,జామ




చెట్లు చనిపోవడానికి టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు, సకాలంలో నీటికి బిల్లులు పెట్టకపోవడం, మామిడి,జామ చెట్లు నాటిన ఐదు నెలలుకు బిల్లులు చెల్లించినట్లు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అందులో ఎన్నికలు ముందు తీవ్రంగా ఎండలు ఉండటంతో నీరు లేక, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ఉపాధి హామీ సిబ్బంది పట్టించుకోకుండా, నిర్లక్ష్యం వహించడంతో చెట్లు చనిపోవడానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.అదే విధంగా ఈ పంచాయతీలో చనిపోయిన, కువైట్ కు, పోయిన వారికి , అలాగే ఈ మండలం లో లేని వారికి కూడా ఉపాధి హామీ సిబ్బందితో కుమ్మక్కు అయి బిల్లులు అక్రమంగా చేసారని సమాచారం రైతులు ద్వారా తెలిసింది.ఇన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చిన కూడా వారిపై చర్యలు తీసుకోకుండా, సిబ్బంది చెప్పిన మాటలు విని ఎటువంటి చర్యలు చేపట్టలేదని స్థానిక రైతులు ఆవేదనను వెలిబుచ్చారు.



# వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

**- భర్తతో గొడవపడి భార్య, భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్యాయత్నం**




**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:** వేరువేరు కారణాలతో పురుగుమందు తాగి ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కే సి పల్లిలో ఆటో నడపగా వచ్చే డబ్బంతా మధ్యానికే ఖర్చు పెడుతున్నాడని సోమవారం ఓ వివాహిత విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామ సముద్రం మండలం, కుదురుచీమనపల్లెకు చెందిన ఆటో డ్రైవర్ జబ్బార్, పగలంతా ఆటో నడిపి వచ్చేడబ్బు సాయంత్రం మధ్యానికే ఖర్చుపెట్టేస్తున్నాడు. ఈవిషయమై అయేషా సోమవారం భర్తను నిలదీసి గొడవపడింది. భర్త భార్యను కొట్టడంతో ఆమె మనస్థాపం చెంది, ఇంట్లోని విషం తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడిగా మదనపల్లెకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమించడంతో డాక్టర్లు రుయాకు రెఫర్ చేయక వారు తిరుపతి వెళ్లారు. అలాగే మదనపల్లి పట్టణం అనపగుట్టలో కాపురం ఉంటున్న చేనేత కార్మికుడు మధుకర్ రెడ్డి 40, భార్యతో గొడవ పడి తీవ్ర మనస్థాపం చెందాడు. ఇంటి నుండి సోమవారం సాయంత్రం అలిగి వెళ్లిపోయి మండలంలోని కోళ్ల బైలు వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి బాధితున్ని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించినా ఆరోగ్యం కుదుట పడలేదు. డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు అతన్ని తిరుపతి రుయాకు తరలించారు. పై రెండు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# భక్తులకు అన్నదానం




**బంగారుపాలెం- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తగ్గువారిపల్లె మేజర్ పంచాయతీ నందు విజయలక్ష్మి ఆలయం గణపతి పక్కన వినాయక స్వామి వారికి పూజా కార్యక్రమాలు సోమవారం తగ్గువారి పల్లి గ్రామస్తులు నిర్వహించారు. గణపతి నిమర్జనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు వినాయక ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి 7 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో వినాయక స్వామి గుడి దగ్గర తగ్గువారిపల్లి గ్రామస్తులు గణపతి ఆలయ వినాయక కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు జే.సురేంద్రబాబు, కమిటీ సభ్యులు,తగ్గువారిపల్లె గ్రామస్తులు,యూత్ సభ్యులు, కమిటీ సభ్యులు, మహిళలు, మురుగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా సత్య కుమార్ జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకలను సత్య కుమార్ సత్య యువసేన, సత్య కుమార్ మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విరివిగా పాల్గొని రక్తదానం చేశారు. అదే విధంగా స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, ఒంటేరు భాస్కర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, ధారా సంతోష్ కుమార్, రాజా బాబు, నాగరాజు, సతీష్, సత్య యువసేన నాయకులు, సత్య కుమార్ మిత్రులు పాల్గొన్నారు.

# రేపు పౌర్ణమి సందర్భంగా చండీ హోమం



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా చండీ హోమము జరుగుతుందని ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు, ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ తెలిపారు. కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని, పాల్గొనే వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

# గొంతు కోసి విద్యార్థిపై హత్యాయత్నం

**- నెమలి నగర్ వడ్డిపల్లి లో ఘటన...**



**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:** మదనపల్లెలోని బసినికొండ నెమలినగర్ వడ్డీ పల్లెలో విద్యార్థిపై ప్రత్యర్థులు గొంతు హత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. నెమలి నగర్ వడ్డిపల్లి లో ఉండే డిగ్రీ విద్యార్థి అఖిలేష్ 20తో అదే ఊరికి చెందిన విష్ణు వర్గీయులు పలువురు వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం రాత్రి గొడవ పడ్డారు. గొడవ పెద్దదికావడంతో విష్ణు, వినయ్, పండు మరి కొంతమంది అఖిలేష్‌ని చెట్ల పొదల్లోకి లాకెల్లి కత్తితో గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారితో గొడవపడి గాయపడ్డ కుమారుడిని చికిత్స కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోరుకుంటున్నాడు. ఘటనపై తాలూక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ





**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండలోని పాత జామియా మసీదు నుండి చక్రాల రోడ్డులోని పక్క మీద దర్గా వరకు పత్తికొండలోని ముస్లిం సోదరులందరూ ఘనంగా మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ర్యాలీగా బయలుదేరి మహమ్మద్ ప్రవక్త యొక్క శ్లోకాలను పట్టిస్తూ వారి యొక్క గొప్పతనాన్ని కీర్తిస్తూ ఊరువాడ ఉన్నటువంటి ముస్లిములు అందరూ ఐకమత్యంతో జయప్రదం చేయడం జరిగింది. ఇందులో చక్రాల రోడ్డు లోని పక్క మీయ దర్గాలోలో ముస్లిం సోదరులందరూ ప్రత్యేక పాతిహ పాటించడం జరిగింది. పాతపేట,కొత్తపేట, అన్ని మసీదుల మసీదుల సభ్యులు మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది.

**హిందూపురం టౌన్-సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో మున్సిపల్ పరిధిలోని స్వీట్లు, కూల్ డ్రింక్స్ మెకానిక్ జబీబుల్లా మిత్రబాబృందాం మరియు 7వవార్డుకు చెందిన తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో స్థానిక ముక్కిడి పేట క్రాస్ వద్ద ముస్లిం సోదరులకు స్వీట్లు, కూల్ డ్రింక్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవన దాయక ఇస్లాం సందేశాన్ని మానవాళికి అందించిన మహోపకారి విశ్వ ప్రవక్త కారుణ్యమూర్తి అయిన మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి అసల్లం జన్మదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు శాంతి కలగాలని కోరుకుంటూ ప్రత్యేక దువా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త మానవాళికి ఇచ్చిన గొప్ప సందేశంతో అందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మెకానిక్ జబీబుల్లా అక్బర్ వసీం సలీం జుబేర్ అబూబకర్ మైనారిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరోసారి తెరపైకి జమిలి ఎన్నికలు

**- మోదీ నోట మళ్లీ పాత పాట**

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ఒక దేశం.. ఒకే ఎన్నిక అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. ప్రస్తుత ఎన్డీయే పాలనలోనే జమిలి ఎన్నికల నిర్వహణ మొదలవుతుందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.వివిధ రాజకీయ పార్టీల నుంచి కూడా మద్దతు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశాయి. మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న మోదీ ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తికాలం పాలన కొనసాగిస్తుందని తెలిపాయి.గత నెలలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోటపై ప్రధాని మోదీ ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా ఏవో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతుందోని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నుంచి బయపడాలంటే ' జమిలి ఎన్నికలే' సరైన మార్గమని నొక్కి చెప్పారు. దీనికోసం అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాజాగా మోదీ 3.0 ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న తరుణంలో.. జమిలి ఎన్నికల దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల భాజపా మేనిఫెస్టోలో 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' కూడా ఉంది.దీనిపై అధ్యయనం చేసేందుకు ఎన్నికలకు ముందే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ఏకగ్రీవంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించింది. జమిలి ఎన్నికలకు రెండంచెల విధానాన్ని సూచించింది. తొలుత, లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో పోలింగ్ నిర్వహించాలని పేర్కొంది. ఆ తర్వాత 100 రోజులకు మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఎన్నికలు జరపాలని నివేదికలో తెలిపింది. ఇందుకోసం రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ సూచించింది. మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని తెలిపింది.

# మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజున అన్నదాన కార్యక్రమం



**పామిడి- సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో హజ్రత్ మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. మహమ్మద్ ప్రవక్త భూమి పైకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దేవదూతలు సంతోషంతో జులూస్ (ర్యాలీ) నిర్వహించారని హదీస్ పేర్కొంటోంది. దానికి సంకేతంగా స్థానిక పామిడి పట్టణంలోని కాగితాల వీధిలోని పంచమకాణం ఖాదర్ వలీ బాబా దర్గా గుల్షనే ఫాతిమా జెహ్రాలి మదరసాలో "అల్హాజ్ మౌలానా ఫజ్లూర్ రహ్మాన్" ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం, భయాన్ నిర్వహించడం, మదార సాలో చదువుకున్న పిల్లలకు పవిత్ర ఖురాన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా హజ్రత్ అల్లామా మౌలానా హఫీజ్ ఓ ఖారి ఖలీలుర్ రహ్మాన్ సాహెబ్ హజ్రత్ అల్లామా మౌలానా హఫీజ్ ఓ ఖారి సబీర్ హుస్సేన్ సాహెబ్ ,హజ్రత్ అల్లామా మౌలానా హఫీజ్ ఓ ఖారి సద్దాం హుస్సేన్ సాహెబ్ , విచ్చేసారు. అనంతరం వారు మాట్లాడుతూఇస్లాం మత విశ్వసాల ప్రకారం ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మోహమ్మద్ ప్రవక్త ఎంపిక అయ్యారన్నారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న గుమ్మనూరు




**పామిడి-సూర్య వాస్తవం:** గుంతకల్ పట్టణంలోని స్థానిక పోర్టల్ లైన్‌లో మీలాద్ ఉన్ నబి పవిత్ర దినాన్ని పురస్కరించుకొని సోమవారంనాడు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ. పవన్ గౌడ్. ర్యాలీలో పాల్గొని ముస్లిం మైనార్టీ సోదరులకు మిలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సోదరులందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల టిడిపి జనసేన బిజెపి మరియు భారీ ఎత్తున ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల కల నెరవేరింది

**- ముక్కా రూపానందరెడ్డి**



**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ ప్రజలకు 527 పట్టాలు పంపిణీ చేసిన రోడ్డు రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , ఇంచార్జీ ముక్కారూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రాన్ ,సబ్ కలెక్టర్ వైకోం నిదియా దేవి,డీస్పీ సుధాకర్ హాజరై నిర్వశితుల కల నెరవేరిందని వారు అన్నారు. సుధీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఓబులవారిపల్లి మండలం మంగంపేట కాపు పల్లి, హరిజనవాడ, అరుంధతి వాడ లకు చెందిన 527 మందికి పట్టాలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి అందించడం నా అదృష్టంగా భావిస్తున్నామని ముక్కా రూపానందరెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఈ ప్రాంతంలో అన్ని మౌలిక వసతుల కల్పన శరవేగంగా చేయనున్నామని తెలిపారు. కోడూరు నియోజక వరప్రదాయని మంగంపేట గనులని, సంస్థ కు అధిక ఆదాయం లభిస్తున్నా స్థానిక ప్రజలకు ఎటువంటి లబ్ది ని గత పాలకులు చేయలేదని, వారి స్వలాభం చూసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి లను వేరే ప్రాంతాలకు తరలించారాని ఇకపై స్థానికులకు మాత్రమే లబ్ది చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటామని ప్రజలకు ముక్కారూపానందరెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలకు మేలు చేయడంకోసం ముఖ్యమంత్రి ని కలిసి పలు ప్రతిపాదనలు చేశామని అన్నారు. పాఠశాలలను మరింత అభివృద్ధిచేయడం, అదనపు తరగతి గదుల నిర్మాణం చేసి మరింత మందికి మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు,కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం బ్యూరో (సూర్య వాస్తవం):** అనంతపురం లో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని పాతూరు లోని మాసుమా బీబీ దర్గా, అసర్ షరీఫ్ , 2వ రోడ్ లోని బహావుద్దిన్, రహమత్ నగర్ లోని మజీదే గౌసియా మసీద్ లలో నిర్వహించిన 'మిలాద్ ఉన్ నబీ' వేడుకలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ,మేయర్ వసీం , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్ , వర్ఫ్ బోర్డ్ చైర్మన్ కాఘజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ , వైయస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**పామిడి- సూర్య వాస్తవం:**

అనంతపురం జిల్లా పామిడి మండలం రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదినం సందర్భంగా పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్డు మరియు పండ్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ , బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి. టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి. మండల అధ్యక్షులు అంజి నాయక్. ఉపాధ్యక్షులు సునీల్ యాదవ్. జనసేన నేతలు సూర్యనారాయణ. షేక్షా వలి యువమోర్చ మండల అధ్యక్షులు విష్ణు కాంత్ ప్రధాన కార్యదర్శి దేవేంద్రయ్య ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )